AUM SRI SAI RAM

# SRI SATHYA SAI SEVA ORGANISATIONS
## TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

సర్క్యులర్ నెం.18/ఎస్.పి/తెలంగాణ తేది: 27-06-2020

ఆత్మీయ సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

యువజన విభాగం సభ్యులు (స్త్రీలు, పురుషులు) వేదము యొక్క ప్రాముఖ్యత, వేదసారము తెలుసుకోవాలని భగవాన్ బాబావారు ఎల్లప్పుడూ ఆశించేవారు, ఆశీస్సులు అందించేవారు. భగవాన్ బాబా వారి దివ్య అవతార ప్రధాన లక్ష్యములలో వేదోద్ధరణ, విద్వత్ పోషణ అతి ముఖ్యమైనవి.

భగవాన్ శ్రీ సత్యసాయి ప్రభువుల దివ్య ఆశీస్సులతో, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, భారతదేశం తరఫున, వేద పఠనం స్వరయుక్తంగా నేర్చుకొనుటకు వినూత్నముగా రూపొందించిన ' శ్రీ సత్యసాయి సంయుక్త శృతి శ్రేణి ' ని పరస్పర అనుసంధానానికి అవకాశం కల్పిస్తూ e-learning (అంతర్జాలంలో) మాధ్యమంగా 2020 గురుపూర్ణిమనాడు భారత దేశం లోని యువత గురించి ప్రారంభించబోతున్నారు.

దేశ వ్యాప్తంగా వచ్చిన 4000 రిజిస్ట్రేషన్లలో 1100 తో ఒరిస్సా రాష్ట్రము అగ్రస్థానంలో ఉండగా, 300 రిజిస్ట్రేషన్లతో తెలంగాణ రాష్ట్రము 5 వ స్థానంలో ఉండడం స్వామివారి దయ.

ఈ మాధ్యమం ద్వారా వేదం నేర్చుకొను ఔత్సాహికులు నాణ్యతపై దృష్టి పెట్టాలని, స్వరములకు (శబ్ద ఉచ్చారణకు) అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వేదం నేర్చుకోవాలని సూచించనైనది.

రాష్ట్ర వేదం సమన్వయకర్త శ్రీ వారణాసి ఫణీంద్ర గారు కాలానుగుణంగా అందించు సూచనలను తప్పక పాటించాలని, నిర్దేశించిన మార్గదర్శకాలు అనుసరిస్తూ వ్యక్తిగత సాధనగా వేదం నేర్చుకోవాలని మనవి.

వేద పఠనం చేయు వారికి ఉత్సాహ ప్రోత్సాహములు అందించి శిక్షణ ద్వారా, శిక్షకుల స్థాయికి తీసుకురావాలసిన అవసరం ఎంతైనా ఉంది.

- రెండవ పేజీ

ఈ ప్రయత్నంలో భాగంగా, జిల్లాలలో వేదపఠనం చేయువారిని గుర్తించి, రాష్ట్ర వేదం కో ఆర్డినేటర్ మరియు వారి బృంద సభ్యులకు వివరములు తెలియ పరచి జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులు సహకరించగలరు.

వేద శిక్షణ ప్రారంభంతో పాటు, గురుపూర్ణిమ **2020** నాడు 'ప్రశాంతి విద్వన్ మహాసభ, తెలంగాణ' అన్న పేరుతో ఏర్పరచుకోబోయే ఈ సభలో రాష్ట్రంలో పేరెన్నికగొన్న విద్వాంసులను గుర్తించి, సభ్యులుగా చేర్చుకొనుటకు శ్రీ ఫణీంద్ర గారికి అందరు జిల్లా/కార్యనిర్వాహక అధ్యక్షులు సహకరించగలరు. రాబోవు ఐదు సంవత్సరాల్లో స్వామి వారి శత జయంతి ఉత్సవముల వరకు శ్రీ సత్యసాయి సేవా సంస్థల గొడుగు క్రింద ఈ పండితులందరు సమావేశములు, సదస్సులు నిర్వహించి వేద సారమును అందరికీ తెలియ పరచి, వేదముల వైభవాన్ని పునః ప్రతిష్ఠ చేయవలెను. ప్రతి సదస్సు కూడా స్వామి వారు వేదములపై ఇచ్చిన సందేశముల ఆధారముగా నిర్వహించవలెను. భగవాన్ బాబా వారు 'వేదములను అందరి హృదయాలలో పునః ప్రతిష్ఠ చేయడం, వేదముల దివ్య వైభవం అందరూ గుర్తెరుగునట్లు చేయడం' తమ అవతార లక్ష్యములలో ప్రధానమని చెప్పిన విషయం మనం గుర్తుంచుకోవాలి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్
రాష్ట్ర అధ్యక్షులు